



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 200 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 16 జూలై 2025 | వెల : 2-00

## భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?



- పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఉంటున్నారన్న విమర్శలు
- పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి రావడంతో పాటు వెనక్కు తగ్గినట్లు తెలిసింది.
- జనంనాడి పట్టి వెళ్లాలని, అలాగే ప్రత్యర్థుల చేతికి అనవసరంగా ఆరోపణలు చేసేందుకు అవకాశమివ్వకూడదన్న పవన్ అభిప్రాయంతో చంద్రబాబు కూడా ఏకీభవించినట్లు తెలిసింది
- మళ్లీ మొదలు పెడితే ఎలా అని గ్రామసభల్లో రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు
- తాము ఇవ్వబోమంటూ కొందరు పవన్ కల్యాణ్ ను కూడా కలిశారు
- నిర్మొహమాటంగా చెప్పడంతో... అయితే ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలిసింది

స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఉంటున్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి తొత్తుగా మారారంటూ వైసీపీ నేతలు విమర్శించవచ్చు గాక. కానీ ప్రజాసమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తారని మరోసారి రుజువయింది. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి రావడంతో పాటు వెనక్కు తగ్గినట్లు తెలిసింది. అందుకు కారణం పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలోనే సున్నితంగా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారంటున్నారు. జనంనాడి పట్టి వెళ్లాలని, అలాగే ప్రత్యర్థుల చేతికి అనవసరంగా ఆరోపణలు చేసేందుకు అవకాశమివ్వకూడదన్న పవన్ అభిప్రాయంతో చంద్రబాబు కూడా ఏకీభవించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతికి మరో ముప్పయి వేల ఎకరాలు అదనంగా రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. తొలి దశలో ఇరవైవేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించాలని నిర్ణయించారు. భూ సమీకరణ జరిపే గ్రామాల్లో గ్రామ సభలను కూడా అధికారులు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ సేకరించిన భూములకు సంబంధించి - మిగతా3లో



## ఏదో ఒకటి చేయాల్సిందే

- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోంది
- యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు




- అమిత్ షాకు చంద్రబాబు స్పష్టీకరణ
- అన్ని రాష్ట్రాల అవసరాలు తీరాక కూడా గోదావరిలో 90-120 రోజుల మిగులు
- దానిని కరువు ప్రాంతాలకు ఇవ్వడానికి పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు కీలకం
- 200 టీఎంసీల వరద జలాల తరలింపునకు రూపకల్పన
- ధ్వంసమైన ఎకానమీని కేంద్ర సహకారంతో గాడినపెడుతున్నాం
- ఇప్పటికీ ఆర్థిక వనరుల కొరత మరింతగా సాయం చేయండి: సీఎం
- అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవిపై ప్రధానికి, షాకు కృతజ్ఞతలు
- వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీతోనూ ముఖ్యమంత్రి సమావేశం
- నేటి సీఎంల భేటీ ఎజెండాలో బనకచర్ల వద్దు.. కేంద్రానికి తెలంగాణ సీఎస్ లేఖ



## చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

- ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తోంది
- పచ్చని పంట పొలాలను లాక్కుంటే తమ పరిస్థితి ఏంటంటూ ఆవేదన
- రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్..
- మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా

స్వర్ణసాగరం తాడేపల్లి

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కరేడు గ్రామ రైతులు కలిశారు. చంద్రబాబు ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తోందంటూ ఫిర్యాదు చేశారు. పచ్చని పంట పొలాలను లాక్కుంటే తమ పరిస్థితి - మిగతా3లో



## ఆమెది ఆత్మహత్య కాదు.. భాజపా వ్యవస్థ చేసిన హత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైంది
- 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది

## కొత్తగా 10 లక్షల ఉద్యోగాలు



- త్వరలోనే టాటా ఇన్నోవేషన్ హబ్: లోకేశ్
- మన మిత్ర యాప్ సేవల విస్తృతి పెంచండి
- అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశాలు

స్వర్ణసాగరం అమరావతి


రాబోయే నాలుగేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ద్వారా (జీసీసీ) పది లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఉన్నతాధికారులతో ఆయన ఉండవల్లి నివాసంలో దీనిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటా సెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకూ 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయని, అవి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. త్వరితగతిన ఈ సంస్థలు తమ యూనిట్లను ఏర్పాటుచేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. -మిగతా3లో



## భూమిపైకి శుభాంశు శుక్లా

- అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు..
- వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు
- ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు

## పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం



- దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు
- ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే
- 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారు
- 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది
- సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది
- ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు

స్వర్ణసాగరం ఢిల్లీ

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా - మిగతా3లో



## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..

- 'పహల్గామ్'పై సంచలన నివేదిక
- పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగింది
- పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర

# కొత్తగా 10 లక్షల ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి



ప్రతిష్ఠాత్మక టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తిచేశామని అధికారులు తెలిపారు. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. బెంగళూరు పర్యటనలో ఏఎన్ఎసఆర్, సత్వ సంస్థలు తమతో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయని ఆయన వివరించారు. వాటి ద్వారా 35,000 ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు.రాష్ట్రానికివచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని అధికారులను లోకేశ్ అదేశించారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్ (సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్) కేంద్రాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టీసీఎస్, ఎల్అండ్‌టీ, ఐబీఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని .. ఇందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టిసారించాలన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించదలచిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్‌సేవలు ఎంతగానో సహకరించాయని గుర్తు చేశారు. వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతం చేయాలని లోకేశ్ చెప్పారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 535 సేవలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, ఈ సేవలను మరింత విస్తృతం చేయాలని మంత్రి ఆదేశించారు. కుల ధ్రువీకరణతోపాటు విద్యాసంబంధిత అన్ని రకాల సర్టిఫికెట్లను మన మిత్ర ద్వారా అందించాలని సూచించారు. రాష్ట్రంలోని మొత్తం 45,000 ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఇంటర్నెట్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ తదితర విమానాశ్రయాల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీ సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నదన్నారు.

# భూమిపైకి శుభాంశు శుక్లా



**వాషింగ్టన్:** అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా నింగి నుంచి సగర్వంగా నేలకు తిరిగొచ్చాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు.. మరో ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి సురక్షితంగా భూపైకి చేరుకున్నారు యాక్సియం-4 మిషన్ లో భాగంగా... అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు భూమిపైకి చేరుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 2.50 నిమిషాలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్ అయ్యారు. డ్రాగన్ స్పేస్ క్యాప్స్‌లో భూమి మీదకు చేరుకున్నారు. వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఐఎస్ఎస్ నుంచి ఘనంగా వీడ్కోలు**

ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు ముగిసిన అనంతరం వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు కలిసి గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు హల్వాను ఎన్నటికీ మర్చిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు.

**జూన్ 25న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రారంభం**

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర జూన్ 25, 2025న ప్రారంభమైంది. అమెరికాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా శుక్లా బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అక్కడ పైలట్ శుక్లా నేతృత్వంలోని గ్రూప్ మొత్తం 60 రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. ఇందులో శుక్లా ఒక్కరే స్వయంగా 7 ప్రయోగాలు నిర్వహించారు.

**ఐఎస్ఎస్‌లో 60కి పైగా ప్రయోగాలు**

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో 18 రోజులు గడిపింది. ఆ క్రమంలో 60 కీలక ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్షంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై శుక్లా అధ్యయనం చేశారు. మానవ జీర్ణవ్యవస్థ ఖగోళంలో ఎలా పని చేస్తుందనే అంశంపై భారత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వీడియోను ఆయన రూపొందించారు.

దాంతోపాటు నలుగురు వ్యోమగాముల బృందం తమ మానసిక స్థితిగతులపైనా ప్రయోగాలు చేసి చూసింది. ఆ క్రమంలో ఫ్లోటింగ్ వాటర్ బబుల్ తయారు చేసి అందులో గడిపింది. అది అద్భుతమైన అనుభవమని శుభాంశు గుర్తు చేసుకున్నారు. "ఐఎస్ఎస్‌లో ప్రతి క్షణాన్నీ పూర్తిగా ఆస్వాదించా. ముఖ్యంగా కిటికీ పక్కన కూచుని కిందకు చూడటాన్ని. బహుశా నా జీవితంలోకెల్లా అత్యంత అద్భుతమైన అనుభూతి అది" అని చెప్పారు. అంతరిక్షంలో వ్యవసాయం దిశగా కూడా వ్యోమగాములు పలు కీలక పరీక్షలు జరిపారు.

**76 లక్షల మైళ్లు..288 భూ ప్రదక్షిణలు**

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో గడిపిన 18 రోజుల్లో భూమి చుట్టూ ఏకంగా 76 లక్షల మైళ్లకు పైగా ప్రయాణించింది. ఆ క్రమంలో 288 సార్లు భూప్రదక్షిణలు చేసింది.

**నవభారత శకమిది శుభాంశు భావోద్వేగం**

భూమికి తిరుగు ప్రయాణమయ్యే ముందు శుభాంశు ఐఎస్ఎస్‌లో వీడ్కోలు ప్రసంగం చేశారు. 41 ఏళ్ల ముందు రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలో కాలు పెట్టిన క్షణాలను, అక్కడినుంచి భారత్ కనిపించిన తీరును వర్ణించిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "మా తిరుగు ప్రయాణం సందర్భంగా ఈ రోజు ఆకాశం నుంచి భారత్ ఎలా కనిపిస్తుందో చూడాలని మా బృందమంతా ఉత్సాహపడుతోంది. నేటి భారత్ ఘనమైన ఆకాంక్షల భారత్. నిర్భయ భారత్. సగర్వంగా తలెత్తుకుని సాగుతున్న భారత్. అందుకే నేడు కూడా నా దేశం మిగతా ప్రపంచమంతటి కంటే మిన్నగా (సారే జహా సే అచ్ఛా) కనిపిస్తోందని చెప్పగలను" అంటూ నాడు రాకేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలను శుభాంశు పునరుద్ఘాటించారు. అక్కడి సహచరులపై శుభాంశు ఈ సందర్భంగా ప్రశంసల జల్లు కురిపించారు. "ఈ యాత్ర ఇంత అద్భుతంగా సాగుతుందని జూన్ 25న ఫాల్కన్%-%9 రాకెట్ ద్వారా అంతరిక్షానికి పయనమయ్యే క్షణాల్లో నేనస్సలు ఊహించలేదు! ఇదంతా ఇదుగో, ఇక్కడ నా వెనక నుంచున్న ఈ అద్భుతమైన వ్యక్తుల వల్లే సాధ్యమైంది. ఈ యాత్రను మా నలుగురికీ అత్యంత ప్రత్యేకమైనదిగా మార్చింది వీళ్లే. అంకితభావంతో కూడిన ఇలాంటి అద్భుతమైన వృత్తి నిపుణులతో కలిసి పని చేయడం నిజంగా మరచి పోలేని అనుభూతి" అంటూ హర్షం వెలిబుచ్చారు.

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్




**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునన విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయం లో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది.ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు.కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

## రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు



**ఢిల్లీ:** భారత్ జోడోయాత్రలో నమోదైన కేసులో భాగంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. భారత్ జోడోయాత్రలో ఇండియన్ ఆర్మీని కించపరిచే విధంగా రాహుల్ వ్యాఖ్యలు చేశారనే పరువు నష్టం కేసులో ఆయనక లక్నో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిలోభాగంగా రూ. 20 వేల పూచీకత్తు, రెండు బాండ్లు సమర్పించారు రాహుల్ గాంధీ న్యాయవాదులు. ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది కోర్టు. 2022, డిసెంబర్ 16వ తేదీన భారత్ జోడో యాత్రలో భాగంగా భారత్ ఆర్మీ సైనికుల్ని రాహుల్ కించ పరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంక్ శ్రీవాస్తవ తరఫను వివేక్ తివారీ అనే న్యాయవాది రాహల్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఇండియన్ ఆర్మీని రాహల్ కించపరిచారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను చైనా ఆర్మీ కొడుతున్నా భారత్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ జోడోయాత్రలో ప్రశ్నించారు. ఎల్‌వోసీ వెంబడి చైనా చర్యలకు భారత్ ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలపైనే రాహుల్‌పై కేసు నమోదైంది. భారత్ ఆర్మీని కించపరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. అదే సమయంలో దేశంలోని పలు చోట్ల రాహుల్ గాంధీపై ప్రత్యర్థి పార్టీలు రాజకీయ పిటిషన్లు దాఖలు చేశాయి. మరొకవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాందీకి ఈ జనవరిలో ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది. 2019లో లోక్‌సభ ఎన్నికల సమయంలో జార?ండ్‌లోని చైబాసా పట్టణంలో బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన హంతకుడు అని మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకుడు నవీన్ ఝా 2019లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఆమెది ఆత్మహత్య కాదు..

## భాజపా వ్యవస్థ చేసిన హత్య



**ఇంటర్నెట్‌డెస్క్:** లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకొన్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య అని భాజపాపై మండిపడ్డారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీజీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధిత విద్యార్థిని కాలేజీ క్యాంపస్‌లోనే నిరసన చేపట్టింది. ఈక్రమంలోనే జూన్ 12న ఒక్కసారిగా ప్రిన్సిపల్ కార్యాలయానికి పరుగెత్తిన ఆమె.. అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తోటి విద్యార్థులు ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధితురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా సోమవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయింది.

## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగిందని, ఇది పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ ఉగ్రదాడి అనంతరం మే 7న పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత్ 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది. పహల్గామ్ దాడికి విదేశీ ఉగ్రవాదులను మాత్రమే మోహరించాలని, పూర్తి గోప్యతను పాటించాలని, కశ్మీరీ ఉగ్రవాదులను తీసుకోవద్దని ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ .. లష్కర్ కమాండర్ సాజిద్ జట్‌కు నిర్దిష్ట ఆదేశాలు ఇచ్చిందని భద్రతా వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా జమ్ముకశ్మీర్ ఉంటున్న విదేశీ ఉగ్రవాదుల ప్రమేయంతో ఈ దాడులకు పాల్పడాలని కూడా వారు సూచించారని సమాచారం. స్థానిక ఉగ్రవాదులు ఈ ఘటనలో పాల్గొనలేదని ఒక సీనియర్ అధికారి టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు. నిషేధిత లష్కరే తోయిబా సంస్థకు ప్రాక్సీ గ్రూప్ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ పహల్గామ్ దాడికి బాధ్యత వహించింది. దాడి చేసిన ఇద్దరూ పాకిస్తాన్ జాతీయులుగా భద్రతా దళాలు గుర్తించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలతో ఇద్దరు స్థానికులను అరెస్ట్ చేశారు. మే 7న 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ ఈ ఉగ్ర దాడికి ప్రతిస్పందించింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బాంబు దాడులు చేసి, వందమంది ఉగ్రవాదులను అంతమొందించింది.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/1906



# మిగులు జలాలపై హక్కు మాకే




**న్యూఢిల్లీ**

నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు ఉందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజులు మిగులు నీరు ఉంటుందన్నారు. మంగళవారం ఢిల్లీలో అమిత్ షాను ఆయన నివాసంలో సీఎం కలుసుకున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఉభయులూ చర్చించారు. రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు గోదావరి వరద నీటిని తరలించేందుకు పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు కీలకమని చంద్రబాబు తెలిపారు. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో పోలవరం నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు 200 టీఎంసీల వరద నీటిని తరలించేలా దీనిని రూపొందించినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను వివరించారు. ఏడాదిగా క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో ధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కేంద్ర సహకారంతో గాడిలో పెడుతున్నామని చెప్పారు. అయితే ఇప్పటికీ ఆర్థిక వనరుల కొరత తీవ్రంగా ఉందని.. కేంద్రం నుంచి మరింతగా సాయం అందించాలని ప్రత్యేకంగా కోరారు. విభజన వల్ల ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయించాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని తెలిపారు. అంతకుముందు.. కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా నియమించినందుకు ప్రధాని మోదీకి, అమిత్‌షాకు, కేంద్ర ప్రభుత్వానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సానా సతీశ్ ఉన్నారు.

**రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలపై చర్చ..**

అంతకుముందు ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు.. తన నివాసంలో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్‌తో సమావేశమయ్యారు. ఏపీలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, పెట్టుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన మార్గాలపై చర్చించారు. రాయలసీమ ప్రాంతంలో రక్షణ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని సీఎం తెలిపారు. ఢిల్లీ మెట్రో రైల్ ఎండీ వికాస్ కూడా ముఖ్యమంత్రిని కలిశారు. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో నిర్మాణానికి సహకారంపై చర్చించారు.

**అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ**

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను చంద్రబాబు పరామర్శించారు. ఈ నెల 8న అశ్వినీ తండ్రి దౌలాల్ వైష్ణ వ్ మరణించిన సంగతి తెలిసిందే. మంగళవారం కేంద్ర మంత్రి అశ్వినీ నివాసానికి చేరుకున్న చంద్రబాబు దౌలాల్ వైష్ణవ్ చిత్రపటానికి నివాళుర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

-మొదటిపేజీ తరువాయి

ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వలేదని, కొత్తగా మళ్లీ భూసమీకరణ ఏందంటూ రైతులు కొంత వ్యతిరేకించారు. తొలిదశలో ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చిన భూములకు ఇంకా రైతులకు కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు ఇవ్వకుండానే మళ్లీ మొదలు పెడితే ఎలా అని గ్రామసభల్లో రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. తాము ఇవ్వబోమంటూ కొందరు పవన్ కల్యాణ్ ను కూడా కలిశారు. నిర్మొహమాటంగా చెప్పడంతో... అయితే ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలిసింది. తొలుత తీసుకున్న ముప్పయి ఏడు వేల ఎకరాలకు సంబంధించి భూమిని అభివృద్ధి చేయకుండానే మరోసారి ల్యాండ్ పూలింగ్ అంటూ వెళితే రైతుల్లో కూడా నమ్మకం కలగడం లేదని, తాము ఇప్పటికే తొలిదశలో భూములు ఇచ్చి పదేళ్లు దాటుతున్నా తాము కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని, కనీసం తమకు ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించుకునైనా పిల్లల పెళ్లిళ్లు చేస్తామని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అదనంగా సేకరించాల్సిన భూమి విషయంలో పునరాలోచించుకుంటే మంచిదని సూచించారు. గతంలో కూడా హోం శాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో మహిళలను కించపరుస్తూ పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నార... అదనపు భూసమీకరణపై విపక్షాల నుంచి ప్రజల నుంచి కూడా వ్యతిరేకత వస్తుందని, అది వైసీపీకి అడ్వాంటేజీగా మారే అవకాశముందని, ఆ అవకాశం ఇవ్వకూడదని పవన్ మంత్రివర్గ సమావేశంలోనే అభిప్రాయపడినట్లు తెలిసింది. ఇందుకు నాదెండ్ల మనోహర్ కూడా ఈ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, బలవంతపు భూ సమీకరణ చేయవద్దని కోరినట్లు తెలిసింది. దీనికి తోడు అదనపు భూ సమీకరణపై కనీసం మిత్ర పక్షాలతో మాట మాత్రమైనా చెప్పకుండా, కూటమిలోని మిగిలిన పార్టీల అభిప్రాయం తెలుసుకోకుండా మంత్రులు ప్రకటన చేయడాన్ని కూడా పవన్ తప్పుపట్టినట్లు తెలిసింది. దీంతోనే అదనపు భూ సమీకరణ విషయంలో కొన్నాళ్లు ఆగాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద ఏడాది కాలంలో తొలిసారి ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రివర్గ సమావేశంలో పవన్ తప్పుపట్టినట్లయిందని జనసేన నేతలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

**బాధ్యతగా నిర్వహిస్తా**

గోవా గవర్నర్‌గా నియమించడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. పైడితల్లి అమ్మవారి దీవెనలు అనుకుంటున్నానని తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని అశోక్ గజపతి రాజు తెలిపారు. తాను గవర్నర్ గా నియమితులవుతానని ఊహించలేదని, కానీ తన పేరు ఖరారు కావడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన పేరును ప్రతిపాదించడం.. కేంద్రం ఆమోదించడం చాలా సంతోషంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. మోదీ ప్రధాని కాకపోతే, చంద్రబాబు సీఎం కాకపోతే.. తనకు ఈ గవర్నర్ పదవి వచ్చేది కాదన్న ఆయన గోవా వేరీ ప్రోగ్రెసివ్ స్టేట్ అని గవర్నర్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ధన్యవాదాలు తెలిపారు.

# పదవికి వన్నె తెచ్చే గజపతిరాజు...

**విజయనగరం :** మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు అనుకున్నట్లే గవర్నర్ పదవి లభించింది. దేశంలో మొత్తం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్ గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా రకవీందర్ గుప్తా, గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజును నియమించారు. దీంతో మరో తెలుగు గవర్నర్ బండారు దత్తాత్రేయను మరో రాష్ట్రానికి గవర్నర్ గా నియమిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఇంద్రసేనారెడ్డితో పాటు ఏపీకి చెందిన కంభంపాటి హరిబాబులు గవర్నర్ లుగా ఉన్నారు. అంటే తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు గవర్నర్లకు మాత్రమే అవకాశం ఉందా? అన్న సందేహం కలుగుతుంది.పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికీ సుపరిచితులే. గత ఎన్నికల్లో ఆయనకు విజయనగరం ఎంపీ టిక్కెట్ ఇవ్వకుండా ఆయన కుమార్తె ఆదితి గజపతి రాజుకు విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినప్పుడే రాజుగారు గవర్నర్ అవుతారన్న ప్రచారం మొదలయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం తర్వాత పూసపాటి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా నియమితులైయ్యారు. పెద్దాయన అంటే పార్టీలో అందరికీ గౌరవమే. నీతికి నిజాయితీకి పేరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా చేసినా ఎటువంటి ఆరోపణలు ఆయనపై రాలేదు. నిక్కచ్చిగా ఉండే నేతల్లో అశోక్ గజపతి రాజు ఒకరు.ప్రస్తుతమున్న రాజకీయాల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని డిసైడ్ అయి తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు ఎటువంటి పదవి లేకుండా ఏడాది నుంచి కోటలోనే పరిమితమవుతుండటం ఆయనను అభిమానించే వారికి మనస్తాపం కలిగించేదే. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన ట్రస్ట్ విషయంలోనూ ఇబ్బంది పెట్టింది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది.టీడీపీలో సీనియర్ నేతలను పక్కన పెట్టాల్సి రావడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడంతో ఆయనకు గత ఎన్నికల్లో టిక్కెట్ నాయకత్వం ఇవ్వలేదు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమిస్తారని ఎప్పటి నుంచో ప్రచారం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు కూడా తనకు రావాల్సిన సమయంలోనే వస్తుందని, అప్పటి వరకూ వెయిట్ చేయడమే తప్ప ఏం చేయలేమని గ్రహించిన రాజుగారు ఏడాది కాలం నుంచి మౌనంగానే ఉంటున్నారు. 1951లో జన్మించిన అశోగ్ గజపతిరాజు గ్వాలియర్ లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. మంచి భావాలు కలిగిన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. చంద్రబాబు కేబినెట్ లో క్షత్రియ సామాజికవర్గానికి మంత్రి పదవి దక్కనప్పుడు కూడా పూసపాటి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఖాయమని అనుకున్నారు. ఈలోపు డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణరాజును నియమించడంతో క్యాబినెట్ ర్యాంక్ కావడంతో ఇక అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గిరీ రాదేమోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కానీ అందరి ఆలోచనలు పటాపంచలు చేస్తూ ఆయన గవర్నర్ గా నియమిస్తూ విజయనగరం జిల్లా?లోనే కాకుండా రాష్ట్రంలోని టీడీపీ అభిమానులందరూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

-మొదటిపేజీ తరువాయి

ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అవసరమైతే గ్రామానికి కూడా వస్తానని జగన్ చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ మాట్లాడుతూ.. కరేడులో భూసేకరణ వెనుక పెద్ద కుట్రలు ఉన్నాయన్నారు. ఆల్రెడీ ఇండోసోల్‌కు భూములు తీసుకుని మళ్ళీ భూసేకరణ ఎందుకు? అంటూ ఆయన ప్రశ్నించారు. "పచ్చని పంటపొలాలను లాగేసుకుంటామంటే ఒప్పుకోం. వైఎస్ జగన్‌ని కలిసి ప్రభుత్వ కుట్రలను వివరించాం. ఇండోసోల్ కి ఆల్రెడీ భూములు ఎలాట్ చేసి ఇప్పుడు మరోచోట ఇస్తామంటూ భూములు సేకరించటం కరెక్ట్ కాదని మధుసూదన యాదవ్ అన్నారు.
కరేడు గ్రామ రైతు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా రైతుల సమస్యలను వైఎస్ జగన్‌కి వివరించాం. మాకు అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. జగన్ మా గ్రామానికి వస్తానన్నారు. మా ప్రాణామైనా ఇస్తాం.. కానీ ప్రభుత్వానికి మా భూములు ఇవ్వం. పరిశ్రమల పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారు. ఇండోసోల్ పేరుతో భూ వ్యాపారం చేస్తామంటే సహించం. సెంటు భూమి కూడా ఈ ప్రభుత్వానికి ఇచ్చేదిలేదు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ.. "మా హయాంలో రామాయపట్నం పోర్టు తెచ్చినప్పుడు ఒక్క సమస్య కూడా రాలేదు. బాధితులకు నచ్చచెప్పి పునరావాసం కల్పించాం. ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కావాల్సిన భూములు కూడా ఇచ్చాం. కానీ చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేసింది. ఇండోసోల్‌ను బలవంతంగా మరో చోటకు తరలించాలని చూస్తోంది. కరేడులో అన్ని రకాల పంటలు పండుతాయి. ..సంవత్సరం పొడవునా పంటలు పండే గ్రామం అది. రెండున్నర వేల మత్స్యకార కుటుంబాలను ఖాళీ చేయించాలని చూస్తున్నారు. ఎస్టీలంతా గ్రామంలోని పొలాల్లో పనులు చేసుకుని బతుకుతారు. వారిని కూడా వెళ్లగొట్టాలని చూస్తున్నారు. కరేడులో 18 వేల మంది ఉన్నారు. వారందరినీ రోడ్డున పడేయాలని చూడటం కరెక్ట్ కాదు. సముద్రం ఒడ్డున 30కిమీ వరకు భూములు లాక్కునే కుట్రలు జరుగుతున్నాయి. అనేక గ్రామాలను కబళించడానికి ప్రయత్నం చేస్తున్నారు" అని మాధవరావు మండిపడ్డారు.

## కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

నియమించిన నేపథ్యంలో అమిత్‌షాకు సీఎం థాంక్స్ చెప్పారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటున్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు.

## జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది

-మొదటిపేజీ తరువాయి

బ్లాక్‌ను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, కూటమి నేతలు, వైద్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించామని తెలిపారు. విశాఖకి 48 యూపీహెచ్‌ఎల్‌లు మంజూరయ్యాయని వివరించారు. స్టేట్ క్యాన్సర్ సెంటర్ 2018లో మంజూరయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. సంవత్సరంలో ఏడు కోట్ల 48 లక్షల ఓపీలు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. గత సంవత్సర కాలంగా 17శాతం ఐపీ సేవలు పెరిగాయని... 7శాతం డయగ్నోస్టిక్ టెస్టులు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలో ఓపీ, ఐపీ సేవలు భారీగా పెరిగాయని అన్నారు. సూపర్ స్పెషాలిటీలో 59శాతం వేకెన్సీలు ఉన్నాయని చెప్పారు. టెలి మానస్‌లో భాగంగా మానసిక కౌన్సెలింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్. గత జగన్ ప్రభుత్వం పేదల వైద్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు ఎలాంటి నిర్మాణాలు చేయలేదని విమర్శించారు. జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వంలో భూమిని ఆక్రమించి పార్టీ ఆఫీసులు నిర్మించుకున్నారని.. కానీ పేదల కోసం ఎలాంటి ఆస్పత్రి నిర్మాణాలు చేపట్టలేదని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేసినప్పటికీ ఆస్పత్రుల కోసం చర్యలు తీసుకోలేదని.. కానీ వారి సొంతంగా నివాసం ఉండటానికి రుషికొండలో పెద్ద ప్యాలెస్ కట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో జగన్ ప్రభుత్వ విధానం వల్ల సైకాలజిస్ట్‌ల కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో జగన్ పరామర్శల యాత్రల పేరుతో దండయాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏపీలో జగన్ వికృతమైన చేష్టలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సొంత కార్యకర్తల ప్రాణాలను పణంగా పెట్టి దాడులను ప్రోత్సహిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం

-మొదటిపేజీ తరువాయి

సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. "దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చింది. మైనారిటీ ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..

**విశాఖపట్టణం :** ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు. ఏపీ హోంమంత్రి అనితకు ఊహించని అనుభవగంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.



# ముక్కంటి ఆలయంలో దళారీ వ్యవస్థను అరికట్టండి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి ఆవేదన

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో భక్తుల అనుభవాన్ని మసకబార్చుతున్న దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, "దేవాలయం పవిత్రతను భంగం కలిగిస్తూ దళారీ వ్యవస్థ ముప్పుగా మారింది. ఇక ఈ వ్యవస్థను సమూలంగా అరికట్టాల్సిన సమయం వచ్చింది" అని తెలిపారు.ఇటీవల కాలంలో ముక్కంటి ఆలయంలో దళారుల ప్రభావం గణనీయంగా పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



సుదూర ప్రాంతాల నుంచి భక్తులు దర్శనార్థం విచ్చేస్తున్న సమయంలో, దళారులు వారిని మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. దైవ దర్శనం అనే పవిత్రమైన చర్యను వ్యాపారంగా మలచడం వల్ల ఆలయ పరిధిలో హింసాత్మక సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయన్నారు."దేవుని దర్శనం కోసం వచ్చిన భక్తుల మధ్యే దాడులు జరుగుతున్నాయి. దేవాలయ పరిసరాల్లో ప్రశాంతత కరువవుతోంది. ఇది గంభీరంగా ఆలోచించాల్సిన విషయం" అని అన్నారు. ఈ వ్యవస్థ వెనుక ఉన్న అసలైన వ్యక్తులపై పోలీస్ అధికారులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.ఇంకా, ఆలయ ఆదాయానికి గండిపడుతోందని, భక్తుల నమ్మకానికి తూట్లు పడుతున్నాయని కత్తి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. "కొంతమంది ఆలయ ఉద్యోగులు కూడా దళారులుగా మారి అడ్డదారుల్లో భక్తులను తీసుకెళ్తూ అంతరాలయ దర్శనానికి డబ్బులు వసూలు చేస్తున్నారు" అని తీవ్ర ఆరోపణలు చేశారు.అలాంటి ఉద్యోగులపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ ఉన్నతాధికారులు పత్రికా ప్రకటనలు విడుదల చేయడం తప్ప మరే గమని ంచదగిన చర్యలు తీసుకో వడం లేదని విమర్శించారు."శ్రీకాళహస్తి వంటి పుణ్యక్షేత్రంలో ఇలాంటి వ్యవస్థలు చోటుచేసుకోవడం దురదృష్టకరం. మేధావులు, ధార్మికవేత్తలు, ప్రజా సంఘాలు ఈ అంశంపై చర్చించి ప్రజా మద్దతుతో దీన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది" అని ఆయన పిలుపునిచ్చారు.

# పారిశ్రామిక అభివృద్ధితోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు.

ఏలూరు స్వర్ణ సాగరం

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధితోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన డిస్టిక్ విజన్ యాక్షన్ ప్లాన్, పీ4 సమీక్ష సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. ఏలూరు ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను నిర్దిష్టమైన గడువులోపు అధికారులు పూర్తి చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. అలాగే జిల్లాలో ఇప్పటికి కొన్ని గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు




పడుతున్నారని, పల్లెల్లో కనీస సౌకర్యాలు కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలి ఎంపీ తెలిపారు. కైకలూరు, ఉంగుటూరు, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో అధ్వానంగా ఉన్న రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు ఇంచార్జ్ మంత్రి సహకరించాలని ఎంపీ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యశాలలో సిబ్బంది, పరికరాల కొరత ఉందని, తద్వారా కనీస వైద్య సదుపాయాలు అందటం లేదని, వీటిని కూడా పరిష్కరించాల్సి ఉందని ఎంపీ పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులతో కలిసి కొల్లేరు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రస్తావించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తనువంత సహకారం అందిసానని ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 16

మండలంలోని వరిగొండ బిట్1 బిట్టు 2 అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం

నెల్లూరు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలకు సరఫరా చేసిన గుడ్లు బాలామృతం రైస్ డాల్ ఆయిల్ తదితర వస్తువులను వాటితోకాలను నాణ్యతను పరీక్షించారు గుడ్ల తూకం ట్రే బరువు 1550 గ్రాములుగా గుర్తించారు. బాలామృతం తయారుచేసిన తేదీ గడువు ముగిసిన తేదీ తనిఖీ చేశారు. నాణ్యత ఉపయోగంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు జాగ్రత్తలు వివరించారు కేంద్రాలను సక్రమంగా నిర్వహించి హాజరు పెంచాలని సూచించారు పిడి తో పాటు ఇందుకూరుపేట ఐసిడిఎస్ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎం రాజ్యలక్ష్మి సూపర్వైజర్ పిరంగమ్మ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

# జంగాలపల్లి గిరిజన కాలనీ సందర్శించిన ఎంపీడీవో సిఐ



## పందుల పెంపకం దారులకు సూచనలు

వెంకటాచలం స్వర్ణ సాగరం జూలై 16

మండలంలోని జంగాలపల్లి గిరిజన కాలనీని మంగళవారం ఎంపీడీవో మరియు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిశీలించారు ఇటీవల కాలనీలో పందుల సంచారం పై కాలనీవాసులు ఇబ్బందులు పడుతుండడంతో వాటి నివారణకు స్థానిక ఎంపీడీవో సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెచ్చారు

ఈ విషయం స్పందించిన ఎంపీడీవో సిఐ పందుల పెంపకం దారులను పందుల మూడు కుటుంబాలపెంపకం దారులను పిలిపించి పందులను జాగ్రత్త చేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు పి మల్లికార్జున్ సిహెచ్ చెంచయ్య రామిరెడ్డి మణిస్థానిక నేతలు పాల్గొన్నారు

# పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నిరంతరం తనిఖీలు చేపట్టాలి

## పారిశ్రామిక వివాదాల చట్టం-1947,ఫ్యాక్టరీల చట్టం-1948, కనీస వేతనాల చట్టం-1948 పకడ్బందీగా అమలు చేయాలి

## టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 15

రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నిరంతరం తనిఖీలు చేపట్టాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు.హుజూర్ నగర్ పట్టణంలో వివిధ రంగాల కార్మికులతో రోషపతి మాట్లాడుతూ సంగారెడ్డిలో సిగాచి పరిశ్రమ వాడలో 45 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయినాయని ఎనిమిది మంది ఆచూకీ లభించలేదని





వివిధ ఆస్పత్రిలో 33 మంది చికిత్స పొందుతున్నారని వీరికి ప్రకటించిన ఆర్థిక సహాయం మృతి చెందిన వారికి కోటి రూపాయలు, ప్రమాదంలో గాయపడ్డ వారికి 50 లక్షలు ఇవ్వాలని పారిశ్రామిక విధానాల చట్టం 1947 ఫ్యాక్టరీల చట్టం 1948 కనీస వేతనాల చట్టం 1948 సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిమెంటు పరిశ్రమలలో మరియు వివిధ రకాల పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చూడాలని ప్రతి పరిశ్రమలను తప్పనిసరి గా తనిఖీ లు చేయాలని కోరినారు తెలంగాణ రాష్ట్రంలో రాజధాని అయిన హైదరాబాదులో కల్తీ కల్లు వల్ల పదిమంది మృతి 34 మంది చికిత్స పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కల్తీ కల్లు విక్రయించకుండా నివారించాలని,వివిధ కూలీ పనులు చేసుకొని అలసిపోయిన కార్మికులు కల్లు సేవించిన వారు ప్రాణాల మీదికి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ రామయ్య ప్రకాష్ ఆజాద్ ప్రభాకర్ ప్రసాదు సతీష్ వెంకటేశ్వర్లు రాములు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పెనుబర్తీ వద్ద ఆటో బోల్తా వ్యక్తి మృతి



రాపూరు మండలం పెనుబర్తి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంఅదుపుతప్పి ఆటో బోల్తా పడి పసుపులేటి మస్తాన్(47) అనే వ్యక్తి అక్కడకక్కడే మృతి ఆటో డ్రైవర్ పరార్

# ఇంజనీరింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి



ఏపీలో దారుణం జరిగింది. కడప జిల్లా జమ్మలమడుగులో ఇంజినీరింగ్ విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందింది. ప్రొద్దుటూరు ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్న వైష్ణవి.. నిన్న తన ప్రియుడితో కలిసి గండికోటకు వెళ్లింది. తిరిగి యువకుడు ఒక్కడే రావడం సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. గండికోటలో వైష్ణవి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అయితే వైష్ణవి హత్యకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగుపడిన వైద్యసేవలు..



## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

ఏలూరు స్వర్ణ సాగరం

ఇటీవల జరిగిన ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో సమీక్షించిన అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పడ్డాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కేంద్రాన్ని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందుతున్న సేవలను ఎంపీ మహేష్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధిని విస్మరించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంపై దృష్టి సారించినట్లు ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి వీలుగా ఆసుపత్రికి పరికరాలు సమకూరుస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రధానంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందించడానికి తాను వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎంపీ వెల్లడించారు. తలసేమియా రోగులకు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చక్కటి సేవలు అందుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు బాగున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. ఆస్పత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రకటించారు

# రేపు వెంకటగిరి కి నేదురుమల్లి రాక



వెంకటగిరి, స్వర్ణసాగరం, జూలై:15

వైయస్సార్సీపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు రేపు అనగా 16-07-2025 బుధవారం న మధ్యాహ్నం 3.30 గంటల నుండి వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులకు అందుబాటులో ఉండనున్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులకు తెలియజేయడమైనది.

# జయభారత్ హాస్పిటల్ ద్వారా గ్రహణ మొర్రికి వైద్యం

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 16



, జయభారత్ న్హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ చొరవ తీసుకొని, గ్రహణ మొర్రి బాధిత బాలబాలికల వైద్యం కొరకు మీనాక్షి క్లీఫ్ట్ అండ్ క్రేనియ ఫేసియల్ సెంటర్ చెన్నై వారితో మాట్లాడగా, హాస్పిటల్ డాక్టర్స్ చెన్నై నుండి నెల్లూరు వచ్చి జయభారత్ హాస్పిటల్ వద్ద వున్న మణికలా జ్యోత్స్నవి, పరుమూలకొండ ముత్యాలమ్మ అనే వారిని చెన్నై హాస్పిటల్లో ఉచిత వైద్యం కొరకు వారి వాహనంలో తీసుకొని వెళ్లినారు. ఈ కార్యక్రమం లో జయభారత్ హాస్పిటల్ డిప్యూటీ మేనేజర్ మనోహర్ యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, గిరిజన నాయకుడు మోపురు వెంకిటేశ్వర్లు పాల్గొన్నారు. జయభారత్ హిస్పిటల్ వారు అందిస్తున్న సేవలకు బాలికల తల్లితండ్రులు సింహపురి వైద్య సేవాసమితి వారికి, జయభారత్ హాస్పిటల్ వారికి యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి పొట్లూరిశ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు

# అరగొండ సింగిల్ విండో చైర్మన్ గా ఏ రంజిత్ రెడ్డి నియామకం



స్వర్ణసాగరం తవణంపల్లె జులై-15

మండలంలోని అరగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ గా ఏ రంజిత్ రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలోని పలు సింగల్ విండో పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తదనగుణంగా అరగొండ సింగల్ విండో చైర్మన్ గా మండల టిడిపి నాయకులు ఏ రంజిత్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే డైరెక్టర్లుగా ఏ విజయ్ కుమార్, వెంకటేష్ లను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నూతన పాలకవర్గ చైర్మన్ రంజిత్ రెడ్డి డైరెక్టర్లను మండల టిడిపి నాయకులు పైమాగం ఏ రఘుపతి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సింగిల్ విండో అభివృద్ధికి మరియు రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# 22న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

## ఎంపీడీవో వెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 16

తోటపల్లి గూడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 22 మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారుమండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించు సర్వసభ్య సమావేశంలో 18 శాఖలపనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారుఎజెండాలో పేర్కొన్న సమస్యలు అధ్యక్షురాలు అనుమతితో ఇతర సమస్యలు ఈ సమావేశంలో చర్చిస్తారని ఆయన తెలిపారు.ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు జడ్పిటిసిఎంపిటీసీలు సర్పంచులుసకాలంలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు -నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు



పోలవరం స్వర్ణసాగరం

పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సతీమణితో కలిసి మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజల శాంతి, సుభిక్షత, సౌఖ్యసంతోషాల కోసం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల దేవస్థానంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన నాయకులు కుమార్ నాయుడు దంపతులు పాల్గొన్నారు.

ప్రముఖ నేతల సమక్షంలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు, తిరుపతిలో భక్తుల సహితంగా ధార్మికవాతావరణంలో కొన్ని నిమిషాలు గడిపారు.

# కొత్తపాలెం పి.ఎ.సి.యస్. చైర్మన్ గా ఉచ్చూరు రవీంద్ర రెడ్డి

కోట స్వర్ణసాగరం జులై 15



కోట మండలం జరుగుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉచ్చూరు రవీంద్ర రెడ్డి కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా నియమంచబడ్డారు. సోమవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా 351 పి. ఎ.సి.యస్.లకు చైర్మన్ లను ప్రభుత్వం ఎంపిక చేసింది. అందులో భాగంగా ఉచ్చూరు రవీంద్ర రెడ్డిని కొత్తపాలెం ప్యాక్ చైర్మన్ గా నియమించారు.తెలుగుదేశం పార్టీకి విశేషమైన సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఉచ్చూరు రవీంద్ర రెడ్డికి పి. ఎ.సి.యస్.చైర్మన్ పదవి దక్కడం పట్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఓల్డ్ యూత్ స్కిల్స్ డే దినోత్సవం

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓల్డ్ యూత్ స్కిల్స్ డే దినోత్సవం ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తరగతుల మరియు పాఠశాల దశలోనే విద్యార్థులు విద్య పట్ల నైపుణ్యం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, ఐ టి ఎస్ పార్వతి, హెల్త్ కేర్ చంద్రకళ, ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్వేర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం కట్టుబాట్లతో కార్మికులు పని చేయాలి





## భవన నిర్మాణ కార్మిక ఐక్య సంఘాలు

## భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 15

భవన నిర్మాణ కార్మిక సంఘం మరియు శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక ఏఐటియుసి అనుబంధ సంఘంలు కలిసి మంగళవారం హుజూర్ నగర్ పట్టణ టౌన్ హాల్ నందు అన్ని సంఘంల సమావేశం జరిగింది.ఈ సమావేశం ఉద్దేశించే భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ కార్మికులు తప్పనిసరిగా తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకోవాలని, సంఘం సభ్యత్వం పొందాలని, సంఘం నిర్ణయించిన రేట్లకు మాత్రమే పనిచేయాలని,ఇంటి నిర్మాణ యజమానులకు ఎటువంటి అసౌకర్యాన్ని కల్పించ వద్దని,కార్మికుల హక్కుల సాధనకై పోరాటంలో భాగంగా బందుకు పిలుపు లేదా ప్రతి నెల ఒకటి సర్వసభ్య సమావేశ పని బంద్ కు కార్మికులు సహకరించాలని, అత్యవసరమైతే పనిచేయుటకు సంఘంలో పరిమిషన్ తీసుకొని మాత్రమే పని చేయాలని కోరారు, పై విషయాలను అమలు చేయుటకు మూడు సంఘాలు సమావేశంలో తీర్మానం చేసి నట్లు విలేకరులకు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటి యు, ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు బంక శ్రీనివాసరెడ్డి కొమర రాజు దాసరి వినాయక రావు బండి భాస్కర్ కంచుపాటి రాంబాబు కందుల బిక్షం పల్లపు రామకృష్ణ ఏసుపాదం ఐయితగాని నరసింహారావు చల్లా జయకృష్ణ నకిరేకంటి అంజయ్య మన్నెం సైదులు ఉపతల వెంకన్న మొలకలపల్లి పద్మ షేక్ నాగుల్ మీరా హుస్సేన్ అక్బర్ కర్నె నాగయ్య పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

కోట స్వర్ణసాగరం జులై 15

కోట మండలం తిన్నెలపూడి గ్రామ పంచాయతీలోని మాజీ సర్పంచ్ పురిణి శ్రీనివాసులు,బూత్ కన్వీనర్ కట్ట జనార్ధన్,తిన్నెలపూడి పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్, మరియు గండవరం సుష్మా రెడ్డి, కర్లపూడి పెంచలయ్య ఆధ్వర్యంలో బదిలీ పై వెళ్తున్న తిన్నెలపూడి సచివాలయం సిబ్బందిని ఘనంగా సన్మానించారు.తిన్నెలపూడి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆరు మంది సచివాలయ సిబ్బంది బదిలీ పై పలు గ్రామ సచివాలయ ప్రాంతాలకు వెళ్ళనున్నారు.ఈ క్రమంలో మంగళవారం తిన్నెలపూడి సచివాలయం నందు వారిని ఘనంగా సన్మానించారు. తిన్నెలపూడి సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ ఎం.శ్రీకాంత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి.ప్రశాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ -టి.సుధీర్,సబ్ ఏఎన్ఎం డి.శ్రీలక్ష్మి,వెటర్నరీ అసిస్టెంట్ ఎస్.కే సనా,మహిళా పోలీస్



టీ.కామాక్షమ్మ తదితరులను ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు.విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించిన సిబ్బందికి తిన్నెలపూడి మాజీ సర్పంచ్ పురినణి శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ కట్టా జనార్ధన్ ,తిన్నెలపూడి పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్,మరియు గండవరం సుష్మారెడ్డి,కర్లపూడి పెంచలయ్య, వెంకన్నపాలెం పంచాయతీ కార్యదర్శి సుమలత, కోట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి అల్లా బక్షు,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిన్నెలపూడి మాజీ సర్పంచ్ పురినణి శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ కట్టా జనార్దన్, గండవరం సుష్మా రెడ్డి,కర్లపూడి పెంచలయ్య,మరియు తిన్నెలపూడి పంచాయతీ సెక్రటరీ రియాజుద్దీన్, వెంకన్నపాలెం పంచాయతీ సెక్రెటరీ సుమలత,కోట పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్,పంచాయతీ సెక్రెటరీ అల్లా బక్షు, అంగనవాడి వర్కర్లు సుజాత, ముత్యాలమ్మ,మాధవి,శశి,ఆశ వర్కర్లు కోటేశ్వరమ్మ,రవణమ్మ, మరియు కుమారి మహేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోంది



## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 15

హుజూర్ నగర్ పట్టణం 11వ వార్డుకు చెందిన చడపంగు ఏసు పాదం కొన్ని నెలల క్రితం అనారోగ్యం కారణంగా హాస్పటల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం అప్లికేషన్ పెట్టుకోగా వారికి మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి 22,500 రూపాయలు మంజూరు చేయించగా మంగళవారం రోజు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు పట్టణ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు, చెక్కును అందజేయడం జరిగింది.చెక్కు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవీంద్ర,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కస్తాల సైదులు,యువ నాయకులు కస్తాల దిల్,11వ వార్డు సోషల్ మీడియా ఇంచార్జ్ కందుకూరి రాము,తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా వైకాపా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా కీరమంద జయశంకర్.

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జులై 15



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలానికి చెందిన కీరమంద జయశంకర్ ను రాష్ట్ర వైయస్సార్సీపి పార్టీ ఆదేశాల మేరకు వైకాపా చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జయశంకర్ చేస్తున్న సేవలను గుర్తించి జయశంకర్ ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ పట్ల ఎప్పటికీ విధేయుడుగా ఉంటానని 2029వ సంవత్సరంలో జరిగే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని రెండవసారి సీఎం గా చూడాలని వైకాపా పార్టీ కి కష్టపడి పని చేస్తానని జిల్లాలో ఎస్సీలను కలుపుకుని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని మంగళవారం పత్రిక ముఖంగా తెలియజేశారు. తనకు పదవి రావడం పట్ల మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం తిరుపతి నందు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో ఆయనను కలసి బొకే ఇచ్చి ఆయన ఆశీర్వాదం పుచ్చుకున్నారు

# వెంకటగిరి నియోజకవర్గం డక్కిలి మండలంలో యదేచ్ఛ గా గ్రావెల్ మాఫియా



వెంకటగిరి,స్వర్ణసాగరం,జూలై:15

వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిమండల కేంద్రంలో ని నరస నాయుడు పల్లి పెద్ద చెరువు నుంచి అక్ర మంగా తవ్వకాలు చేపట్టి పెద్ద వాహ నాల్లో గ్రావెల్ తరలిస్తు న్నారు. చెరువుల్లో పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి బావు లుగా మారుతున్నాయని గ్రామస్తులు వాపోతు న్నారు. ఇటీవల చెరువు సమీపంలోని కుప్పయ్యపాలెం కి చెందిన ఓ మహిళ అప్పటికే ఉన్న చెరువులోని గోతుల్లో పడి ప్రమాదవశాత్తు మృతి చెందింది. మళ్లీ భారీ వాహనాలతో చెరువులోని గ్రావెల్ ను ప్రైవేట్ లేఔట్లను చదును చేసేందుకు అధికార పార్టీ నాయకుల అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తు న్నారు. స్థానికులు ఇంటి నిర్మాణానికి, వ్యవసాయ భూములను సారవంతం చేసేందుకు తట్టెడు మట్టి తీసుకుంటే అధికారులు అనేక రకాలుగా ఇబ్బందు లకు గురి చేస్తారని, అలాంటిది లారీలకు లారీలు నర్స నాయుడు పల్లి పెద్ద చెరువు నుండి టిప్పర్లకు గ్రావెల్ నింపుకొని కళ్ల ముందే వెళుతున్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. నర్స నాయుడు పల్లికి చెందిన మరో చెరువు రెండేళ్ల క్రితం తెగిపోయిందని, ఇప్పటివరకు ఆ చెరువు మరమ్మత్తులు చేపట్టలేదని ఆ గ్రామస్తులు ఆపోయారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నాసిరకం మట్టితో చెరువు కట్టకు పడిన గండిని పూచారని, అది అప్పట్లోనే తెగిపోయిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు నుంచి అక్రమంగా ప్రైవేట్ లేఔట్లకు మట్టిని తో లకొండ పటిష్ట చర్యలు చేపట్టి ఆ చెరువు నీటి ఆధారంగా సాగులో ఉన్న వందలాది ఎకరాల పేద బడుగు బలహీన వర్గాల భూముల్లో సాగు చేసుకుంటున్న పంటలనుకాపాడాలని స్థానికులు కోరుతున్నారు

# ఏలూమలైని పరామర్శినా మండల నాయకుడు



నాగలాపురం -స్వర్ణ సాగరం జూలై 15:

నాగలాపురం మండలం వేంబాకం గ్రామస్తుడు వైఎస్సార్సీపి టియుసి మండల అధ్యక్షుడు కె.ఏలుమలై కాలుకు ఆపరేషన్ చేసుకుని గృహానికి రావడంతో వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా,వేంబాకం ఎంపిటీసీ రాజ, వార్డ్ మెంబర్ ఉదయా,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ వింగ్ మెంబర్ వి.చిరంజీవి,మాజీ ఏఎంసి బోర్డు డైరెక్టర్ కులశేఖర్, సచివాలయ కన్వీనర్ ముత్తు,త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# పార్టీలకతీతంగా ప్రజలకు సేవలు అందించాలి





## నూతన ఎస్సై శ్రీకాంత్ ను కలిసిన టీడీపీ నాయకులు

## టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు

**స్వర్ణ సాగరం ఓజిలి జూలై 15:**

సమస్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కు విచ్చేసే ప్రజలకు పార్టీలకతీతంగా సేవలందించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. శ్రీహరికోట నుంచి బదిలీపై ఓజిలి కి విచ్చేసి విధులలో చేరిన ఎస్సై ను మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఓజిలి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఓజిలి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మైలాం జయ చంద్రారెడ్డి , షేక్ రఫీ, కాటూరు కోటేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, ముమ్మడి సుధాకర్ , ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు,



నాగయ్య, ఖాదర వల్లి, కాటూరు వెంకటేశ్వర్లు ఎస్సై శ్రీకాంత్ ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేయాలన్నారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.మండలంలో జరిగే కార్యక్రమాలన్నింటికీ తెలుగుదేశం పార్టీ సహకరిస్తుందని తెలియజేశారు. ప్రజలందరికీ సమపాలనలో న్యాయం చేస్తూ అందరి మనల్ని పొందాలని ఆకాంక్షించారు.

**ఇంటింటికి టిడిపి ప్రచారం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓజిలి గ్రామంలో టిడిపి సీనియర్ నేత కంకణాల సత్యవర ప్రసాదరావు, పాడి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచార నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తొలి ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ తీరుతెన్నులను తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలందరికీ ఆర్థిక న్యాయం చేస్తున్నారని సూచించారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలు పొందుతూ సుఖ సంతోషాలతో ఉన్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ప్రతి గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా విజయవంతం చేస్తూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలను వివరించాలని కోరారు.





# అర్హులందరికీ కొత్తగా ఆసరా పెన్షన్లు ఇవ్వాలి

## ఇచ్చిన హామీ విధంగా వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్ దారులకు పెన్షన్ పైసలు పెంచి ఇవ్వాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 15**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెన్షన్ దారులందరికి పెన్షన్ పైసలు పెంచి ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికి అమలు చేయలేదనికొత్తగా ఒక పెన్షన్ కూడా ఇవ్వలేదని అర్హులైన అందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం రోజు



గరిడేపల్లి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం మండలపరిషత్ అధికారులు రామకృష్ణ,బిక్షం లకు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రాగానే వృద్ధాప్య వితంతు పెన్షన్లు గతంలో ఇస్తున్న రెండు వేల బదులుగా 4000 రూపాయలు ఇస్తామని వికలాంగులకు గతంలో ఇస్తున్న నాలుగు వేలకు బదులు 6000 ఇస్తామని,చెప్పిరెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అమలు చేయలేదని మరియు ప్రభుత్వం అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని ఆయన అన్నారు.కొత్తగా పెన్షన్లు ఇవ్వకుండా,అలాగే పాత పెన్షన్ దారులకు పెంచి ఇస్తామన్న పైసలను ఇవ్వకుండా జాప్యం చేయటం కరెక్ట్ కాదని,ప్రభుత్వం తాను ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా నాయకులుత్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, పోకల ఆంజనేయులు,ప్రధాని సైదులు,కుందూరు వెంకటరెడ్డి, గోధుమల ఈశ్వర చారి,నరసింహ చారి,పందిరి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 15**





బంగారుపాళ్యం మండల పరిధిలోని కాటప్పగారిపల్లి, బోడ బండ్ల గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీమోహన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం,ప్రగతి ప్రజలకు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఇంటింటికి వెళ్లి సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్,గంధరనెల్లూరు నియోజకవర్గం పరిశీలకులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు,ఐరాల గిరిధర్ బాబు,బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్.పి.జయచంద్ర నాయుడు.మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, బోడబండ్ల అశోక్,పంచాయతీ అధ్యక్షులు హరి,యువత ఉదయ్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ దేవాని,మండల నాయకులు,స్థానిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# దిగువ మాగం గ్రామానికి నాలుగు సెంట్లు సెటిల్మెంట్ భూమి అప్పగింత





**స్వర్ణసాగరం తవణంపల్లి జూలై-15**

తవణంపల్లి మండల పరిధిలోని దిగువ మాగం గ్రామంలో ఉదయం 11 గంటలకు ఆర్డిఓ తాసిల్దార్ సుధాకర్ దిగువమాగం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి గళ్ళ అరుణ కుమారి కుమార్తె రమాదేవి ఆమె సొంత సెటిల్మెంట్ 4 సెంట్లు భూమిని గ్రామస్తులు వీధుల వెడల్పు చేయుటకు గ్రామానికి గ్రామ సౌకర్యం కోసం భూమిని ఇవ్వడం జరిగింది. అందుకాను గ్రామకంఠం 2 సెంట్లు భూమిని ఆర్డీవో ఆదేశాల మేరకు తవణంపల్లి మండల తాసిల్దార్ సుధాకర్ సహకారంతో గల్లా అరుణ్ కుమారి కుమార్తె రమాదేవి గ్రామానికి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విఆర్ఓ ఆర్ఐ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం



**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూలై 15:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ ఆద్వర్యంలో తీర్థం పిహెచ్ సి నందు ర్యాలి నిర్వహించడంజరిింది. డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ తీవ్ర మై నజ్వరం చర్మం పై ఎర్రటి దద్దుర్లు, కీళ్ళు,కండరాల నొప్పులు, వణుకు రావడం వంటి లక్షణాలు ఉన్నయెడల దగ్గరలోఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ నందు కానీ పిహెచ్ సి నందు కానీ రక్తపరీక్ష చేయించుకొని తగిన మందులు వాడాలని చెప్పారు. అలాగే హెచ్ ఈ ఓ కాంతమ్మ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై అవగాహన కలిగి వుండాలి అని నీటి తొట్టిలపై మూ తలు ఉంచాలని, నిల్వున్ననీటిని గుర్తించి వాటిని శుభ్రపరచాలి, పరి సరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని దోమలుకుట్టకుండా దోమతెరలు వాడాలని, మరియు సాయంత్రము పూట వేపాకు పొగ వేసుకోవాలని సీజనల్ వ్యాధు ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరించారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎం శమం తక, హెచ్ ఎస్ తిరుమలమ్మ,, ఎమ్మెల్సీ హెచ్ లు లు, ఏఎన్ఎంలు , ఆశాలు పాల్గొన్నారు.

# శెట్టేరి పంచాయతీలో విలేజ్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీమోహన్.



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జులై 15**

బంగారుపాళ్యం మండల పరిధిలోని శెట్టేరి గ్రామపంచాయతీ నందు విలేజ్ క్లినిక్ ను మంగళవారం పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి సాగుతోందని కొనియాడారు.ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా విలేజ్ క్లినిక్ ను ప్రారంభించినట్లు సర్పంచ్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్.పి.ధరణి నాయుడు,ప్రతాప్ నాయుడు, కేసువులు నాయుడు, వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు"

# సుపరిపాలనలో తొలి అడుగు కురుగొండ్ల రామకృష్ణ


**దక్కిలి,స్వర్ణసాగరం, జూలై:15**



వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా డక్కిలి మండలములోని ఆల్తూరుపాడు పంచాయతీ నందు నియోజకవర్గ పరిశీలకులు మరియు రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య మరియు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు తో కలిసి పాల్గొన్నశాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆల్తూరుపాడు – చీకిరేనిపల్లి రోడ్డు నుండి ఆల్తూరుపాడు – వెల్లంపల్లి వరకు 55 లక్షలతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించినారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించడమై యినది.

ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్లఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడిసూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యొక్క ఉద్దేశం సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ సభ్యులు, యూనిట్ ఇంచార్జీలు, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, మండల కమిటీ సభ్యులు, యువత, టీఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారద సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి మోడల్ స్కూల్ లో మౌలిక వసతులు కల్పనకు కృషి



## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 15**

కనిగిరిమోడల్ స్కూల్ లో మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి తెలిపారు. కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూల్ లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మంగళవారం పరిశీలించ్చారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ కు 3పేస్ విధ్యుత్ ద్వారా నాణ్యమైన విధ్యుత్ సరఫరాను చేయాలని ఆ శాఖ అధికారులును ఎమ్మెల్యే ఆదేశించారు.మోడల్ స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఇతర మౌలిక వసతులు కల్పనపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మోడల్ స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15905



# క్షయ వ్యాధి నివారణే లక్ష్యంగా డాక్టర్ చక్రపాణి

**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 15**

క్షయ వ్యాధి నివారణ కోసం అందరం సంఘటితంగా కృషి చేద్దామని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి తెలియజేశారు. మంగళవారం తండ్లం గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను డాక్టర్ సందర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని గ్రామ సచివాలయం నందు ప్రధానమంత్రి టీ. బీ. ముక్తభారత్ అభియాన్ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంభవించే వ్యాధి అని తెలిపారు. అలాగే ఇది ఒక అంటువ్యాధి అన్నారు. ఇది ఊపిరితిత్తులకు సంబంధించిన, చర్మం నుండి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, దగ్గుతో పాటు గళ్ళ, దగ్గు వలన రాత్రిపూట చెమటలు పట్టడం, దగ్గుతో పాటు కఫంలో రక్తం పడటం వంటి లక్షణాలు, రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వారు తప్పనిసరిగా గళ్ళపరీక్ష చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మధుమేహం, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, హెచ్.ఐ.వి.తో బాధపడుతున్న వారిలో క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పోషకాహార లోపం సిలికోసిస్





ఉన్నవారిలో ఈ వ్యాధి సోకుతుందని అన్నారు. అదేవిధంగా ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు, గాలి బిందువుల ద్వారా క్షయ వ్యాధి వేరొకరికి వ్యాపించే అవకాశాలు ఉన్నాయని వ్యాధి వచ్చిన వారు తప్పని సరిగా మాస్క్ ధరించుకోవాలన్నారు. క్షయ వ్యాధికి ప్రమాద కారకాలు. పొగాకు అతిగా వాడడం వల్ల క్షయ వ్యాధి బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ వ్యాధి నిర్ధారణకై కఫం పరీక్ష, ఛాతి ఎక్స్ రే, చర్మము పరీక్షల ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చున్నారు. ఈ క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలల నుండి 9 నెలలు వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా డాట్ సహకారంతో ప్రత్యక్ష పర్యవేక్షణ లో మందులను తీసుకోవాలన్నారు. అనంతరం క్షయ వ్యాధి గ్రస్తులు ఎవరైనా డాక్టర్ సలహా మేరకు సకాలంలో మందులు తీసుకోవాలని కోరారు.మందులు తీసుకునేటప్పుడు సిగరెట్లు, ఆల్కహాల్, ఇతర మత్తు మందులు వంటి చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమల లార్వా, వాటి వృద్ధి, దోమల వ్యాధులు పై అవగాహన కల్పించారు.అంగన్వాడీ కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, అనురాధ, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు సీహెచ్ ఐ ఓ అన్నపూర్ణ, టి.బి. సూపర్వైజర్, సుమ శ్రీ, ఎం.ఎల్. హెచ్పీ యమున, పద్మ, శిరీష, ఏ.ఎన్.ఎం.రెడ్డెమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో బీజేపీ బలోపేతం

**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూలై 15**

జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో మండల కమిటీ ఎంపిక శక్తి కేంద్రాల నియామకం. ప్రస్తుత మాజీ మండల అధ్యక్షులు.కేంద్ర,రాష్ట్ర,కూటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం: జిల్లా ప్రధాన కార్యదర్శి బీ డీ బాలాజీ.బీజేపీ మండల అధ్యక్షుడు కే.ఢిల్లీ ప్రకాష్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ లోని ఓ ప్రయివేట్ కల్యాణమండపంలో మండల బీజేపీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు తిరుపతి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బి డి బాలాజి ముఖ్య అతిథిగా హాజరైయారు.మండల కమిటీ పూర్తి స్థాయిలో నియామకం,శక్తి కేంద్ర ప్రముఖ్ ల నియామకం,ఏర్పాటు,గ్రామీణ స్థాయిలో బీజేపీ బలోపేతం,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడం,జిల్లా,రాష్ట్ర స్థాయి భాద్యతల గురించి అవగాహన తదితర విషయాలపై చర్చించారు. అనంతరం కొత్తగా నియమించబడిన మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను నియమించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా, బిగువ నాగేశ్వరరావు, బుగ్గల సుబ్రహ్మణ్యం, పి గోపి, బి. జై శంకర్, వై దేవయప్ప, వి పద్మావతి, ప్రధాన కార్యదర్శులు, వేలూరు సూర్యనారాయణ, బి సూర్య, కార్యదర్శులు, వి ముని బాబు, ఈ హరిబాబు, కె అజయ్



కుమార్, డాక్టర్ గుత్తి భాగ్యలక్ష్మి, కే నందిని,, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా, సల్ల రవి, టి బాలాజీ, కే దయాకర్, ఎస్ గోపి, జై జ్ఞాన ప్రసాద్, బి సుబ్రహ్మణ్యం, ఎస్ చంగల్రాయం, సి మునస్వామి, ఈ చిన్న, వి పురుషోత్తం, వీరిని, మండల ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికల అధికారి బీడీ బాలాజీ సమక్షంలో వీరిని మండల కమిటీలో నియమించడం జరిగింది, తదినంతరమైన మాట్లాడుతూ బీజేపీ అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని,సమర్ధత కలిగి,శక్తి వంతమైన నాయకులుగా తయారు కావాలని సూచించారు.ఓ చేత్తో బీజేపీ జెండా,మరో చేత్తో ఎన్ డి ఏ కూటమి ఎజెండాను ప్రజలకు తెలియజేద్దాం అన్నారు.స్థానిక బీజేపీ శ్రేణి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో



ముఖ్యమైన సూచనలు,సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి సిద్దులయ్య, వరదయ్యపాలెం మండలం మాజీ అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె బి గురుదేవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఉచ్చూరు, భాస్కర్ రెడ్డి,డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అన్వేష్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి వాసురెడ్డి,బీజేపీ నాయకులు ఆర్ మురళీ, బి.మధుసూదన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏసు, ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్అంకయ్య,ఎం ఎస్ మూర్తి, ఎం.జయంతి కుమార్, మల్రయ్య, తదితరులు పాల్గొన్నారు...

## బిజెపి నూతన కమిటీలు ఏకగ్రీవం

**నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 15**



భారతీయ జనతా పార్టీ నాయుడుపేట పట్టణ నూతన కమిటీలను పట్టణ బిజెపి అధ్యక్షులు పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నూతన ఎన్నికల ఇన్చార్జి,తిరుపతి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రాజు ఏకగ్రీవంగా నియమించారు. నాయుడుపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిగా కావేరిపాకం కోటేశ్వరరావును నియమించారు.అలాగే ఎస్సీ మోర్చా,బీసీ మోర్చా,యువ మోర్చా అధ్యక్షులను ఏకగ్రీవంగా నియమించారు.మంగళవారం నాయుడుపేట పట్టణ బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములై,ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా,పనిచేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమరావతి రామయ్య,చిగురాకుల సురేంద్రబాబు,పుట్టు వీరయ్య, గాదంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీహార్ వలస కూలి అనుమానాస్పదంగా మృతి..?

### రాత్రికి రాత్రే ఖననం- ఆపై భార్య, బంధువులు బిహార్ కు పయానం

### -విచారణ చేపట్టిన ఎస్ఐ సుమన్

**శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (జూలై 14)**



బీహార్ వలస కార్మికుడు అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, శ్రీరంగరాజపురం మండలం లో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై సుమన్ ఇచ్చిన సమాచారం మేరకు చిత్తూర్ పుత్తూరు- జాతీయ రహదారి పక్కనే గోపి అనే వ్యక్తులకు సంబంధించిన పౌల్ట్రీ ఫారం ఉంది. ఈ సందర్భంగా బీహార్ వలస కార్మికులు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మరణించిన వ్యక్తి రాందేవ్ గా ఉన్నారు. రాందేవ్ భార్య నలుగురు పిల్లలతో కలిసి పౌల్ట్రీ ఫారం లోని గత కొంతకాలంగా కాపురం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా గురువారం రాందేవ్ కు కడుపులో నొప్పి రావడం జరిగిందని, అ సమయంలో భర్తకు మెడికల్ షాప్ నుంచి టాబ్లెట్లు ఇవ్వడం జరిగిందన్నారు.అ సమయంలో గురువారం 8 గంట ప్రాంతంలో రాందేవ్ మృతి చెందినట్లు ప్రక్క ప్రక్కనే చేస్తున్న బిహారీలు వచ్చే హాజరై మృతి చెందినట్లు నిర్ధారించారు. పక్క ప్రక్కనే పనులు చేస్తున్న బీహార్లులకు రాందేవ్ మృతి చెందినట్లు కబురు చెప్పింది భార్య. సమీప వలస కూలీలు గురువారం రాత్రి పౌల్ట్రీ వద్దకు వచ్చి మరణించిన రామ్దేవును కాపాడాలని ప్రయత్నించారు. కానీ అప్పటికే రాందేవ్ మృతి చెందినట్లు అనంతరం రాందేవ్ మృతదేహాన్ని దాదాపు ఎవ్వరు తిరగని ప్రాంతానికి.. చేతులపైనే మోసుకు వెళ్లి కాల్చారు..! కార్యక్రమాలు పూర్తయిన వెంటనే భార్య, తన పిల్లలు, కొంతమంది వలస కార్మికులు రాత్రికి రాత్రే బీహార్ కు వెళ్లినట్లు తెలిసింది. ఈ కేసు విషయం

## కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్



**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 15**

కనిగిరి మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మంగళవారం ఒంగోలులోని కలెక్టరెట్ లో కలెక్టర్ తమిమ్ అన్సారియాను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీకి చెందిన నీటి సమస్యను పలు అభివృద్ధి విషయాలును కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి వివరించి అధిక నిధులు కేటాయించాలని కోరారు.

## బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి



**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 15**

బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అందరు సమష్టిగా కృషి చేయాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమమును అనుసరించి ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవమును పురస్కరించుకొని పక్షం రోజులు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐ సి డి ఎస్,బంగారు బాల్యం కమిటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం లోని పి వి ఆర్ పార్క్ నందు బాలల అక్రమ రవాణా పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాలలను అక్రమ రవాణా చేయడం, అమ్మడం, కొనడం, బలవంతంగా, ప్రలోభపెట్టి తరలించడం నేరమన్నారు. అధిక శాతం అణగారిన వర్గాల బాలల ఈ అక్రమ రవాణా బారిన పడుతున్నారని వారిని కాపాడాలన్నారు.సి డి పి ఓ సరోజిని మాట్లాడుతూ బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం వలన బాలల అక్రమ రవాణా నిరోధించవచ్చునని బాల్య వివాహాల నిషేధం పై అవగాహన కలిగించారు.బాలల అక్రమ రవాణా సంఘటనలు ఎదురైతే చైల్డ్లైన్ 1098 పోలీస్ 100, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలబాలికలపై వేధింపులకు పాల్పడినా, అసాంఘిక చర్యలు జరిగినా, అసభ్యకర ఫొటోలు తీసి ఆన్లైన్లో పెట్టినా పోలీస్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి, సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కనిగిరి లో సమ్మెకు సిద్ధమైన పారిశుధ్య కార్మికులు



**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 15**

కనిగిరిలో మున్సిపాలిటీలో పనిసేస్తున్న పారిశుద్యం కార్మికులు సమస్యలు కోసం జూలై 16 బుధవారం నుండి సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధమాయ్యాయి.ఆ మేరకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ కు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు.సీఐటీయూ జిల్లా నాయకులు కేశవులు మాట్లాడుతూ జనాభాకు తగ్గట్టు సిబ్బందిని పెంచాలని పీఎఫ్ సమస్య పరిష్కరించాలని సంక్రాతి కానుల పనిముట్లు ఇవ్వాలని ఆయన కోరారు.

## స్టాప్ డయేరియా అవగాహాన నిర్వహించిన డిప్యూటి డెమో కిరణ్ కుమార్



### డయేరియా, డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణ తెలిపిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 15**

రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పట్టణ బిస్మిల్లా నగర్ లో జరిగిన అవగాహనా కార్యక్రమము నందు తల్లులకు, గ్రామస్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటి డెమో కిరణ్ కుమార్ స్టాప్ డయేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలలో విరేచనాలు ప్రమాదకరమని రోజుకు 3 కంటే ఎక్కువ సార్లు విరేచనాలు అయితే ఆలస్యం చేయకుండా వైద్యాధికారి దగ్గర చూపించాలని, జింక్ మాత్రలు మరియు ఓ ఆర్ ఎస్ ద్రావణం ద్వారా విరేచనాలు అరికట్టగలమని తెలిపారు. అలాగే పిల్లలకు 9వ నెల నుండి 5 సం ల వరకు విటమిన్ ఏ 9 విడతలుగా అందించాలని, రోటా వైరస్ వ్యాక్సిన్ ఇప్పించాలని తె లిపారు. తల్లులు పిల్లలకు ఆహారం ఇచ్చే ముందు చేతులు శుభ్ర పరచు కోవాలని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని, దోమకాటు వలన మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. జ్వర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అనగా పరిసరాలలో ముఖ్యం గా కొబ్బరి చిప్పలు, టైర్లు, తొట్టెలు మొదలైన వాటి లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, పచ్చివేపాకు పొగ వేసుకోవడం, కిటికీ లకు మెష్ లు బిగించు కోవడం వంటివి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రమణమ్మ ఆరోగ్య కార్యకర్త, పవిత్ర అంగన్ వాడి కార్యకర్త పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు



**నాగలాపురం -స్వర్ణ సాగరం జూలై 15:**

నాగలాపురం మండలం మేజర్ పంచాయతీ వినోబా నగర్ వార్డ్ నెంబర్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐ టి వింగ్ మెంబెర్ చిరంజీవికి కేక్ కత్తిరించి సాల్వ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు అపరంజి రాజు,నాగలాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా,వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి,జాయిస్ ధనివేల్, వెంబాక్కం ఎంపీటీసీ రాజ,ఉదయ్ కుమార్ రెడ్డి,సురేష్,కులశేఖర్,ముత్తు, అలగేషన్ తదితర నాయకులు.

## చిన్న దుకాణాలపై కఠిన నిబంధనలు


### -COTPA చట్టం అమలులో కఠినంగా ప్రభుత్వం

**పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 15**



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, యువ తను పొగాకు వల్ల వచ్చే ముప్పు నుంచి రక్షించేందుకు COTPA - 2003 చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్న ప్రభుత్వం, చిన్న దుకాణాల యజమానులకు కీలక సూచనలు జారీ చేసిన పూతలపట్టు సీఐ కృష్ణమోహన్. ఈ సందర్భంగా ఎస్వి సెట్ సమీపంలో పలు షాపులు తనిఖీ చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల చుట్టూ 100 మీటర్ల పరిధిలో, బస్టాండ్లు, హాస్పిటల్ల వద్ద సిగరెట్లు, బీడీలు, గుట్కా, హాన్స్ లాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయంపై నిషేధం విధించారు అని తెలిపారు. చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని పూతలపట్టు సీఐ ఈ సందర్భంగా తెలిపారు.

## అర్హులైన దళితులకు న్యాయం చేయాలి



### దళిత నేత యాగాన్ని బెన్ని..

**పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 15.**

భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అర్హులైన దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని దళిత నేత యాగాన్ని బెన్ని పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ హరికృష్ణ కి దళితనేత యాగాన్ని బెన్ని శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెన్నీ మాట్లాడుతూ మండలంలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలైన దళితుల భూములను పెత్తందారుల ఆక్రమణలోనూ, భూ కబ్జా కోరల్లో ఉన్నాయని తద్వారా దళితులు అభివృద్ధికి నోచుకోక అనేక కష్టాలు పడుతున్నట్లు వివరించారు. ఇంటి స్థలాలు లేక, సెంటు భూమి సాగు చేసుకునే అవకాశం లేక పలు ప్రాంతాల్లో దళితులు రోజువారి పనులు కోసం పట్టణాలకు వలసలు పోవాల్సి వస్తుందన్నారు. భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయానికి వచ్చే దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమాస మణి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.







## గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి

## అతడి మాటల్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు

తన మాటలు, చేతలతో కాంట్రవర్సీలకు కేరాఫ్ అయిన విజయ్ దేవరకొండ ప్రస్తుతం చాలా సైలెంట్ అయిపోయాడు. మరో 15 రోజుల్లో ఇతడు నటించిన 'కింగ్డమ్' సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నెమ్మదిగా ప్రమోషన్లు మొదలుపెట్టారు. నిర్మాత నాగవంశీ లేటెస్ట్‌గా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. చిత్ర విశేషాలతో పాటు విజయ్ దేవరకొండని నెటిజన్లు టార్గెట్ చేయడం గురించి కూడా మాట్లాడారు. కారణం లేకుండానే అలా చేస్తున్నారని తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. 'విజయ్ దేవరకొండని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అలానే కారణం లేకుండా అతడిని ఎందుకు టార్గెట్ చేస్తున్నారో నాకు అర్థం కావట్లేదు. 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్?లో కావొచ్చు, రీసెంట్‌గా బాలీవుడ్ ఇంటర్వ్యూలో కావొచ్చు.. అతడు మాట్లాడింది వేరే అర్థం వచ్చేలా మార్చేస్తున్నారు' అని నాగవంశీ చెప్పుకొచ్చాడు. విజయ్ దేవరకొండ విషయానికొస్తే కెరీర్ ప్రారంభంలో పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, గీతగోవిందం తదితర సినిమాలతో సక్సెస్ అందుకున్నాడు. దీంతో తర్వాత సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఆటిట్యూడ్‌తో మాట్లాడేవాడు. ఈ విషయమై సోషల్ మీడియాలో గట్టిగానే ట్రోల్స్ వచ్చేవి. అందుకు తగ్గట్లు గత కొన్నేళ్లుగా ఇతడు చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాయి. మరీ ముఖ్యంగా గత రెండు చిత్రాలు లైగర్, ఫ్యామిలీ స్టార్ అయితే ఘోరమైన రిజల్ట్ అందుకున్నాయి. అందుకే ఇప్పుడు విజయ్ పూర్తిగా సైలెంట్ అయిపోయాడు. హిట్ కొట్టిన తర్వాత మాట్లాడుదాం అనుకుంటున్నారు. 'కింగ్డమ్'.. జూలై 31న థియేటర్లలోకి రానుంది. మరోవైపు రాహుల్ సంక్రిత్యాన్ తోఓ సినిమా, దిల్ రాజు నిర్మాణంలో 'రౌడీ జనార్ధన్' అని మరో మూవీ విజయ్ దేవరకొండ చేస్తున్నాడు. ఈ మూడు కూడా సక్సెస్ అయితేనే విజయ్ కెరీర్ పరంగా నిలబడతాడు. లేదంటే మాత్రం రేసులో వెనకబడిపోతాడు.

## ఆర్ఆర్ఆర్ చూసి.. 'వీళ్లతోనేనా నేను యాక్ట్ చేసింది' అని ఫీలయ్యా



జెనీలియా..ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్. ఆమె కోసమే సినిమాకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. బాయ్స్, సత్యం, బొమ్మరిల్లు, హ్యాపీ, రెడీ, ఢీ చిత్రాలు సూపర్ హిట్‌గా నిలవడంలో జెనీలియా కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా బొమ్మరిల్లు బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం.. హాసిని పాత్రలో జెనీలియా కనబర్చిన నటననే. ఇప్పటికీ జెనీలియా అనగానే అందరికి హాసిని పాత్రే గుర్తొస్తుంది. ఆ ఒక్క సినిమాతో జెనీలియా స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ఆ తర్వాత ఎన్టీఆర్, బన్నీ, రామ్ చరణ్, రామ్ పోతినేని..ఇలా అప్పటి యంగ్ హీరోలందరితోనూ నటించింది. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకొని సినిమాలకు దూరమైంది. దాదాపు పదమూడేళ్ల తర్వాత మళ్లీ తెలుగు తెరపై కనిపించబోతుంది ఈ అల్లరి బ్యూటీ. ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా నటిస్తున్న తొలి సినిమా 'జూనియర్'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా జెనీలియా మీడియాతో మాట్లాడుతూ.. టాలీవుడ్ స్టార్ హీరోలైన ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్‌లపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వారితో కలిసి నటించినప్పుడు ఇంత గొప్ప స్టార్స్ అవుతారని ఊహించలేదని చెబుతోంది. ఇప్పుడు వాళ్లను స్టార్ హీరోలుగా చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లను చూసి.. 'వీళ్లతోనేనా నేను నటించాను' అనుకున్నా. ఎన్టీఆర్ చాలా గొప్ప నటుడు అని ఎప్పుడు చెబుతుంటాను. నిజంగా ఆయన సినిమా ఇండస్ట్రీకి ఒక వరం అని చెప్పాలి. మూడు పేజీల డైలాగుని కూడా సింగిల్ టేక్‌లో చెబుతుంటాడు. రామ్ చరణ్ అమెజింగ్. అతనితో కలిసి ఆరెంజ్ సినిమా చేశాను. ఆర్ఆర్ఆర్‌లో ఆయన ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఇక అల్లు అర్జున్.. చాలా ఎనర్జిటిక్ పర్సన్. హ్యాపీ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చాలా హుషారుగా ఉండేవాడు. ఇప్పుడు వీరందరిని పాన్ ఇండియా స్టార్స్‌గా చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది' అని జెనీలియా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల మరణించిన కోటా శ్రీనివాస్‌రావు గురించి మాట్లాడుతూ.. 'ఆయన గొప్ప నటుడు. బొమ్మరిల్లు సినిమా షూటింగ్ సమయంలో ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. ఎలా నటించాలో చెప్పేవారు. ఆయనతో కలిసి రెడీ కూడా చేశాను. ఆయన మరణవార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. అంతగొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం' అని జెనీలియా చెప్పింది.

## వార్2లో ఆ సీన్‌కి బొమ్మ చిరిగిపోవడం ఖాయమట.. నాగ వంశీ కామెంట్స్‌కి అంచనాలు పీక్స్‌కి

ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న భారీ మల్టీ స్టారర్ చిత్రం వార్ 2. ఇప్పుడు ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి తాజా వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా, టీజర్ విడుదల తరువాత కొంత మేర నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ ముమ్మరంగా మొదలవకపోవడం కూడా అభిమానుల్లో నిరాశ కలిగించింది. తాజాగా ఈ సినిమాను తెలుగులో విడుదల చేయనున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ చేసిన కామెంట్లు మళ్లీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఆ సీన్ బాగా వచ్చింది. స్క్రీన్ చిరిగిపోతుంది!" అంటూ ఎన్టీఆర్ మాస్ ఎంట్రీపై భారీ క్రేజ్‌ను క్రియేట్ చేశారు. అభిమానులు ఆ సీన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతేకాదు, ఈ సినిమా రైట్స్ ఎందుకు దక్కించుకున్నారనే ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం మరింత ఆసక్తికరంగా ఉంది. "హృతిక్ – ఎన్టీఆర్ స్క్రీన్ షేర్ చేసుకుంటారనే ఆలోచనే నాకు బేస్. వారిద్దరి మధ్య వార్ ఎలా ఉంటుందో చూడాలని ఈ సినిమాను తీసుకున్నాను అని నాగవంశీ వెల్లడించారు. ఈ సినిమాకు 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు.

